క్లుప్తంగా

ఈ-పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి



ఈ-క్రాప్ నమోదు చేస్తున్న అధికారులు

తాళ్లూరు (దర్శి): ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని మండల వ్యవసాయాధికారి బి.ప్రసాద్‌రావు సూచించారు. మండలంలోని అయ్యలపాలెంలో క్షేత్ర పర్యటనలో భాగంగా ఆయన సోమవారం పంట పొలాలు పరిశీలించారు. పొలాలకు వెళ్లి సాగుదారులతో మాట్లాడి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో వీఏఏల ద్వారా సాగుదారు ఖాతా నంబరు, సర్వే నంబర్, విస్తీర్ణం, పంట రకం, నాటిన తేదీ, జలంధార వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏ శ్రీను, రైతులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్, బోటనీ, కంప్యూటర్ సైన్స్ బోధించేందుకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు కనీసం నెట్, సెట్, లేదా పీహెచ్‌డీ ఉన్న వారికి తగిన ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు. అర్హత కలిగిన వారు ఈ నెల 21వ తేదీ లోపు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె సూచించారు. అప్లికేషన్లు పంపించేందుకు ఈ నెల 17 ఆఖరు తేదీ అని ఆమె తెలిపారు. పూర్తి వివరాలకు 63037 94980 నంబర్‌ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

భవిత కేంద్రాన్ని వినియోగించుకోవాలి



చిన్నారులకు చేస్తున్న ఫిజియోథెరపీని పరిశీలిస్తున్న ఎంఈఓలు

త్రిపురాంతకం: భవిత కేంద్రం ద్వారా దివ్యాంగ విద్యార్థుకు మంచి భవిష్యత్ ఉంటుందని ఎంఈఓలు కె.తులసి మల్లికార్జున నాయక్, టి.రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. త్రిపురాంతకం భవిత కేంద్రం వద్ద దివ్యాంగులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా భవిత కేంద్రం వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన చిన్నారులకు ఫిజియోథెరిపీని వైద్యుడు అంకారావు నిర్వహించారు. ఐఆర్‌టీ బాలవిజయ పాల్గొన్నారు.

నిలిచిన ఉపాధి కూలి

- మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్న కూలీలు
- కూలి సొమ్ము కోసం కూలీల ఎదురుచూపులు



పుల్లలచెరువులో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు (ఫైల్)

పుల్లలచెరువు: ఉపాధి కూలీల రెక్కల కష్టంతో ప్రభుత్వం చెలగాటమాడుతోంది. మండుటెండలో చెమటోడ్చిన వారికి కూలి నగదు చెల్లించకుండా వేధిస్తోంది. మూడు నెలలుగా వేతనాలు మంజూరు చేయకుండా ఇబ్బందులు పెడుతోంది. పొట్టకూటి కోసం పనిచేస్తే పస్తులతో అవస్థలు పడే పరిస్థితి వచ్చిందని కూలీలు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం తీరుతో మళ్లీ వలసబాట పట్టాల్సి వస్తోందని వాపోతున్నారు. పుల్లలచెరువు మండలంలో ఉపాధి కూలీలకు మూడు నెలలుగా ప్రభుత్వం నగదు చెల్లించడం లేదు. సుమారు రూ.3 కోట్ల వరకు సొమ్ము చెల్లించాల్సి ఉంది. పనులు చేసి 12 వారాలు గడుస్తున్నా వేతనాలు అందకపోవడంతో కూలీలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఉపాధి కూలీలకు ఏ వారంలో ఎంత పని చేయించుకుంటే దానికి సంబంధించిన మొత్తం వేతనం వారి ఖాతాల్లో నేరుగా జమయ్యేది. మే 21వ తేదీ నుంచి ఈ రోజు వరకు కూలీలకు చెల్లించాల్సిన సొమ్ము మొత్తం పెండింగ్‌లోనే ఉంది.

పెరిగిన అనాసక్తి

మూడు నెలల క్రితం వరకు కూలీలకు వేతనాలు మూడు, నాలుగు రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ అవుతుండేది. దీంతో ఉపాధి పనులకు వెళ్లేందుకు కూలీలు ఆసక్తి చూపేవారు. ఇప్పుడు సక్రమంగా చెల్లింపులు లేక పోవడంతో కూలీల్లో సైతం అనాసక్తి పెరిగింది. ప్రస్తుతం వేతన బకాయిలు తమ ఖాతాల్లో పడ్డాయో లేదో తెలుసుకునేందుకు బ్యాంకులు, పోస్టాఫీసులు చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరికొన్ని చోట్ల కూలీలు తమ డబ్బుల కోసం ఎంపీడీవో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

పెండింగ్ రూ.3 కోట్ల పైమాటే

పుల్లలచెరువు మండలంలోని 19 సచివాలయాల పరిధిలో సుమారు రూ3,68,25,998 కూలీలకు చెల్లించాల్సి ఉంది. 11,651 కుటుంబాలు పనిచేశాయి. ఉపాధి చట్టం ప్రకారం కూలీలు పనిచేసిన 21 రోజుల్లోనే వేతనాలు అందించాలి. కానీ 12 వారాలైనా చేసిన పనులకు సంబంధించిన వేతనాలు అందడం లేదు. అధికారులను అడుగగాపై వేతనాలు పెండింగ్ విషయం అధికారులకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.



ఇబ్బందిగా ఉంది

ఇంట్లో ఖాళీగా ఉండలేక ప్రభుత్వం కల్పించిన ఉపాధి హామీ పనులకు కుటుంబంతో సహా వెళ్లాం. మండుటెండల్లో రోజుకు నాలుగైదు గంటలు పనిచేశాం. చేసిన పనికి ఇంత వరకు డబ్బులు రాలేదు. అధికారులు చొరవ తీసుకుని సొమ్ము విడుదల చేయించి ఆదుకోవాలి. ఉపాధి పనులతో జీవనోపాధి దొరకుతుందనే ఆశలో పనులు చేశాం. ఇన్ని రోజులు బకాయి పెడితే ఇబ్బందిగా ఉంది.

– గురవయ్య, ఉపాధి కూలీ, పుల్లలచెరువు

త్వరలోనే చెల్లిస్తాం

బిల్లుల బకాయిలు ఉన్న విషయం జిల్లా అధికారులకు తెలియజేశాం. త్వరలోనే బకాయి వేతనాలు మొత్తం కూలీల ఖాతాల్లో జమ అవుతాయి. ఈ విషయంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

– శ్రీనివాసరెడ్డి, ఏపీఓ, పుల్లలచెరువు

డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు



కరపత్రాలు విడుదల చేస్తున్న సీఐ రామారావు



తాళ్లూరు: యాంటీ డ్రగ్స్‌పై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్

దర్శి: యువత మాదక ద్రవ్యాల బారిన పడకూడదని డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను సీఐ వై.రామారావు ఆవిష్కరించారు. సోమవారం స్థానిక తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ సమాజంలో యువకులు డ్రగ్స్‌కు బానిసలై తమ జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకుంటున్న ఆశయాలను వమ్ము చేస్తున్నారన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కేవీ పిచ్చయ్య, సీఐటీయూ డివిజన్ కార్యదర్శి తాండవ రంగారావు, డీవైఎఫ్ఐ నాయకులు జేసీ పాల్, వెంకట్రావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడకాలు ఆపండి

డ్రగ్స్ వాడకాలు ఆపి జీవితాలను కాపాడుకోవాలని ఎస్ఐ సుమన్ సూచించారు. లయోలా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పాస్టర్ ఆంథోని పాల్ ఆధ్వర్యంలో పట్టణంలో డ్రగ్స్ వాడకాలతో జరుగుతున్న ప్రమాదాల గురించి డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ సోమవారం నిర్వహించారు. విద్యార్థులు ప్లకార్డులతో భారీ ప్రదర్శన చేశారు. కళాశాల నుంచి గడియారం స్తంభం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ డ్రగ్స్‌లేని జీవన విధానాన్ని ప్రోత్సహిస్తూ మంచి చెడుల గురించి తెలియజేశారు. మంచి కార్యక్రమంలో నిర్వహించిన విద్యార్థులను అభినందించారు. ఒక్కసారి రుచి చూద్దామనే కోరికే మానవ సమాజాన్ని డ్రగ్స్ అనే రాకాసి బలి చేస్తుందని చెప్పారు. ఎవరైనా డ్రగ్స్ అమ్మినట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి డ్రగ్స్ అమ్మిన వారి భరతం పడతామని హెచ్చరించారు. ఏఎస్ఐ శ్రీనివాసరెడ్డి, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఐ సుమన్

తాళ్లూరు (దర్శి): మత్తు పదార్థాలకు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎస్సై కె.విజయ్‌కుమార్ సూచించారు. స్థానిక వీకే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం ప్రిన్సిపాల్ ఆంజనేయులు అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై విజయ్‌కుమార్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు అలవాటు పడిన వారు వాటి నుంచి మానుకోలేక మనోవేదన అనుభవించాల్సి ఉంటుందన్నారు. పిల్లలు మత్తుకు బానిసలైతే తల్లిదండ్రులు ఎంతో తల్లడిల్లిపోతారని చెప్పారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎఈఓ జి.సుబ్బయ్య, ఎల్. సుధాకర్ పాల్గొన్నారు.

దొనకొండ: విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన భారతావనిని నిర్మించి ఆర్థికాభివృద్ధి పురోగమనానికి తోడ్పడాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.దుమామణి తెలిపారు. సోమవారం ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.దుమామణి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో ఎక్కువ మంది యువత మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, ఇది వారిలో నేర ప్రవృత్తిని పెంచుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని వల్ల వారి వ్యక్తిగత జీవితమే కాకుండా వారి కుటుంబం మరియు సమాజం నష్టపోతుందని చెప్పారు. అనంతరం నశా ముక్తి భారత్ అభయాన్‌లో భాగంగా కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు మాదక ద్రవ్యాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు నవ సమాజంలో మీ జీవితాలను సుఖ సంతోషాలతో గడపాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రిన్సిపాల్ తెలిపారు.

వర్క్ అడ్జస్ట్‌మెంట్ కౌన్సెలింగ్ బాయ్‌కాట్



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కురిచేడు: ఉపాధ్యాయుల అడ్జస్ట్మెంట్ కౌన్సెలింగ్‌ను బాయ్‌కాట్ చేస్తూ మండల విద్యాశాఖ అధికారులకు సోమవారం ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఫ్యాప్టో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల పక్షాన ఫ్యాప్టో బాధ్యులు షేక్ ఖాజారహంతుల్లా, శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాదర్‌వలి, ఎం. శ్రీనివాసరావు, టి.సూర్యనారాయణలు ఎంఈఓలు వస్తాంనాయక్, సుబ్బారావులకు ఎంఆర్‌సీలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పని సర్దుబాటు ప్రక్రియను జీఓ నంబరు 117,128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జీఓ 53 ప్రకారం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సీనియర్లకు విల్లింగ్ ఇవ్వాలని, సీనియారిటీ ప్యానల్ ర్యాంకు పరిగణనలోకి తీసుకోవాలని, అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను మినహాయించాలని, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను విద్యార్థుల సంఖ్యలో నిమిత్తం లేకుండా కొనసాగించాలని తదితర 17 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాజ్‌కుమార్

పెద్దారవీడు: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ రాజ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ హాలులో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాస్ వార్షిక కార్యచరణ ప్రణాళికపై శిక్షణ తరగతులు సోమవారం ప్రారంభించారు. తొలుత మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ తాగునీటి కోసం ప్రజలు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగునీటి ట్యాంకర్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి మంచినీరు అందించాలని సూచించారు. గ్రామాల్లో కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో మురుగు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని, బ్లీచింగ్, ఫెనాయిల్ లాంటివి చల్లించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని కోరారు. సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిధులు దుర్వినియోగం చేయవద్దు



మాట్లాడుతున్న ఎంపీడీఓ యుగకీర్తి



మాట్లాడుతున్న ఎంపీడీవో మరియదాసు

తాళ్లూరు (దర్శి): సర్పంచ్‌లు, సెక్రటరీలు నిధులు దుర్వినియోగం చేయవద్దని ఎంపీడీఓ యుగకీర్తి చెప్పారు. సర్పంచ్‌లు, సెక్రటరీలకు మూడు రోజులు పాటు శిక్షణ తరగతులు స్థానిక ఎంపీడీఓ కార్యాలయం సమావేశం హాలులో నిర్వహించారు. శానిటేషన్, ఆగస్టు 15 సందర్భగా ఏర్పాట్లపై చర్చించారు. సర్పంచ్‌లు, సెక్రటరీలు నిధులను ఉపయోగించుకునే విధానం వివరించారు. ఏ నిధులు ఏ అవసరాలకు వాడాలి అనే విషయాలను వారికి తెలియజేశారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించేలా సర్పంచ్‌లు కృషి చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీవో మరియదాసు కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలపై మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు శిక్షణ తరగతులను సోమవారం ఎంపీపీ కె. వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మూడు రోజుల పాటు సర్పంచ్‌లకు పంచాయతీ పాలనపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈవోఆర్డీ శరత్‌బాబు మాట్లాడుతూ సర్పంచ్‌లు శిక్షణ కార్యక్రమంలో వారి విధులు, వారు గ్రామాలకు చేయాల్సిన బాధ్యతలను ఆర్‌పీలు చెప్పారని, ప్రతి ఒక్కరూ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలను ఆచరించే విధంగా ఉండాలని కోరారు.

పరీక్షలను పర్యవేక్షించిన ఎంఈవోలు



మూల్యాంకన పరీక్షలు పర్యవేక్షిస్తున్న ఎంఈఓ



పరీక్ష విధానాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ

యర్రగొండపాలెం: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో జరుగుతున్న సీబీఎస్ఈ సిలబస్ టాబ్ అధారిత మూల్యాంకన పరీక్షలను ఎంఈవో పి.ఆంజనేయులు సోమవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 100 మంది విద్యార్థులు, కేజీబీవీ పాఠశాలలో 30 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొన్నారని చెప్పారు. పాఠశాల స్థాయి నుంచే టాబ్‌లను ఉపయోగించటం, కంప్యూటర్, ఆన్‌లైన్ తరగతులు, డిజిటల్ తరగతులు నూతన విద్యా విధానానికి నిదర్శనమని, ఈ పరీక్షలు విద్యార్థుల సాంకేతిక నైపుణ్యాన్ని వెలికితీస్తాయని చెప్పారు.

సీబీఎస్సీ బేస్‌లైన్ పరీక్షల పరిశీలన

దొనకొండ: స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థినులకు నిర్వహించిన సీబీఎస్సీ బేస్‌లైన్ పరీక్షలను మండల విద్యాధికారి ఎన్.సాంబశివరావు సోమవారం పరిశీలించారు. ట్యాబ్స్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ఇంగ్లిష్ పరీక్షను పరిశీలించి ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు అందించినట్లు ఎంఈఓ తెలిపారు. పాఠశాలలో ఏవైనా విద్యాపరంగా సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని ఎంఈఓ కోరారు.



పరీక్షను పరిశీలిస్తున్న ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం

పెద్దారవీడు: సీబీఎస్సీ పాఠశాలల్లో భాగంగా మండల కేంద్రం పెద్దారవీడు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలికలకు ట్యాబ్ బేస్డ్ అసెస్మెంట్ పరీక్షలు ఎంఈఓ-2 సుబ్రహ్మణ్యం పర్యవేక్షణలో సోమవారం నిర్వహించారు. తొలుత బాలికలు ట్యాబ్‌ల్లో జీపీస్లేట్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తద్వారా సీబీఎస్సీ వారు పంపిన ఇంగ్లిష్ ప్రశ్న పత్రానికి సంబంధించిన జవాబులు ట్యాబ్స్‌లో నమోదు చేశారు. ఎంఈఓ-2 మట్లాడుతూ ఇలాంటి పరీక్షల రాయడం ద్వారా విద్యార్థులు జనరల్ నాలెడ్జి పెంపొందించుకునేందుకు ఎంతో దోహదపడుతుందని తెలిపారు. మండల నోడల్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాసులు, మంద ప్రసాద్‌లు వ్యవహరించారు. ప్రత్యేకాధికారి పీబే, పరీక్షలో 35 మంది బాలికలు పాల్గొన్నారు.

రంగనాథన్‌కు నివాళి



రంగనాథన్‌కు నివాళులర్పిస్తున్న సచివాలయ సిబ్బంది



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథపాలకుడు

కురిచేడు: స్థానిక గ్రంథాలయం శాఖ కార్యాలయంలో డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. లైబ్రేరియన్ డే ను పురస్కరించుకుని గ్రంథపాలకురాలు ఎల్.సుమతి ఆధ్వర్యంలో రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పుస్తక ప్రదర్శన చేశారు. సచివాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

పెద్దారవీడు: మండల కేంద్రం పెద్దారవీడు శాఖ గ్రంథాలయంలో అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్ఆర్ రంగనాథన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథపాలకుడు ఏర్వ వెంకటేశ్వరరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికలకు ఆటల పోటీలు నిర్వహించిన అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయ బాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: గ్రంథాలయ పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ 132వ జయంతి సందర్భంగా సోమవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి గ్రంథపాలకురాలు కె.ఝాన్సీ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రంథాలయానికి వచ్చిన పుస్తకాలను ప్రదర్శనకు ఉంచారు.

పెద్దదోర్నాల: మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో సోమవారం లైబ్రరీయన్స్ డే సందర్భంగా ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి గ్రంథపాలకుడు సుబ్బారెడ్డి, వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీనాయక్‌లు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలను అభివృద్ధి బాటలో నడిపించేందుకు వారు చేసి కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఫైవ్ లాస్ ఆఫ్ లైబ్రరీ సైన్స్ గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.



పెద్దారవీడులో..

బొత్సకు ఎమ్మెల్యే తాటిపర్తి శుభాకాంక్షలు



బొత్సకు బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, పక్కన ఎంపీ వైవీ సుబ్బారెడ్డి

యర్రగొండపాలెం: విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నామినేషన్ వేసిన మాజీ మంత్రి బొత్స సత్యనారాయణకు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. విశాఖలో ఉన్న బొత్సతో కలిసిన ఆయన పూలబొకే అందజేశారు. భారీ మెజార్టీతో బొత్స సత్యనారాయణ విజయం సాధిస్తారని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

పంట నమోదుతో ఎన్నో లాభాలు



ఈ-పంట నమోదును పరిశీలిస్తున్న ఏఓ బుజ్జిబాయి

పెద్దారవీడు: ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు నమోదు చేయించుకుంటే రైతులకు ఎన్నో లాభాలు వర్తిస్తాయని వ్యవసాయాధికారి కె.బుజ్జిబాయి అన్నారు. మండలంలోని పుచ్చకాయలపల్లిలో రైతు సేవా కేంద్రాన్ని సోమవారం సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. గ్రామంలో ఈ-పంట నమోదు కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగు చేసిన ప్రతి రైతు ఈ-పంటను నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. ఈ-పంట నమోదు చేయించుకుంటే ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ, ఎరువులు, ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామాల్లో ఎవరైనా రైతులు పొలం యజమాని దగ్గర నుంచి కౌలు కార్డు తీసుకుంటే వీఏఏల వద్దకు వెళ్లి కౌలు కార్డు చూపించి పంట నమోదు చేయించుకోవచ్చన్నారు. పంట వేసిన ప్రతి ఒక్క రైతు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో ఉన్న గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట నమోదు చేయించుకోవాలని, వారు పారదర్శకంగా ఈ-పంట నమోదు చేస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని పంట సాగు చేసిన ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీఏఏ లాలూనాయక్, రైతులు పాల్గొన్నారు.

వాయిదా పడినచోట ఎస్ఎంసీ ఎన్నికలు 17న

పుల్లలచెరువు: వాయిదాపడిన పాఠశాలల్లో ఈ నెల 17వ తేదీన ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో శామ్యూల్‌జాన్ తెలిపారు. మండలంలోని మర్రివేముల ఎస్సీ, మెయిన్, సింగుపల్లి, వెంకటరెడ్డిపల్లి, యండ్రపల్లి, కుందంపల్లి పాఠశాలల్లో కోరం లేక వాయిదా పడిన సంగతి తెలిసిందే. జిల్లా అధికారుల ఆదేశాలపై ఈ నెల 17వ తేదీన పాఠశాలల్లో హెచ్ఎం ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని ఆయన కోరారు.

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం నోటీసు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ సాధారణ ప్రజానీకానికి మరియు "ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)"లకు ప్రత్యేకంగా తెలుపునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటర్ తనఖాలో / ఛార్జిలో ఉన్న దిగువ తెలిపిన స్థిరాస్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సింగరాయకొండ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటర్) అధీకృత అధికారిచే దిగువ ఋణగ్రహీతలు & హామీదారుల నుండి భౌతికంగా స్వాధీనం తీసుకొనబడినవి, వాటిని సెక్యూర్డ్ క్రెడిటర్ "ఎక్కడ ఉన్నది అలాగే" "ఏది ఉంటే అది & అక్కడ ఏది ఉన్నా అలాగే" పద్ధతి ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసిన బకాయి సొమ్ము దిగువ తెలిపిన మొత్తము + వడ్డీ & ఇతర ఖర్చులతో సహా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారుల నుండి రాబట్టుకొనుటకు తేది.29.08.2024 ఆన్‌లైన్ ఈ-వేలం ద్వారా అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. ధరావత్తు & రిజర్వు ధర వివరములు దిగువ తెలుపబడినవి.

1) సింగరాయకొండ బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్: శ్రీ రాజీవ్ చక్రవర్తి | ఫోన్ : 82100 09657

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ గుండవరపు మోహన రావు, తండ్రి. జి. సుబ్బయ్య, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీమతి కొత్తూరి మధురవాణి, భర్త. కె. సత్యనారాయణ, ఇంటి నెం. 13-1-2, పిగ్ బజార్, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా-523105. 3) శ్రీ అత్తంటి నాగేంద్ర రావు, తండ్రి. ఎ. నారాయణ, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 20.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 01.02.2024

బకాయి మొత్తం : రూ.6,99,959/- (అక్షరాల ఆరు లక్షల తొంభై తొమ్మిది వేల తొమ్మిది వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 22వ వార్డు, డి.నెం.22-2-30 దగ్గర, సర్వే నెం. 274/2బిలో వద్ద గల 48 4/9 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ నివాసయోగ్యమైన స్థలం శ్రీమతి కొత్తూరి మధురవాణి గారికి చెందినది. హద్దులు : తూర్పు : 6 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 25 అడుగులు, పడమర : 16 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 22.9 అడుగులు, ఉత్తరం : కొప్పెర్ల వరలక్ష్మి గారి స్థలం విస్తీర్ణం 21 అడుగులు, దక్షిణం : గవర్నమెంట్ డొంక, విస్తీర్ణం 16.6 అడుగులు.

రిజర్వు ధర : రూ.10,20,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,02,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,200/-

2) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ కాకు రమేష్ బాబు, తండ్రి. కాకు సింగయ్య, దరకానిపాడు గ్రామం, గుడ్లూరు మండలం, ప్రకాశం జిల్లా-523281. 2) శ్రీ నల్లాపుల రవి కుమార్, తండ్రి. వెంకట సుబ్బయ్య, బ్రాహ్మణ కాలనీ, పకీర్‌పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.16,55,148/- (అక్షరాల పదహారు లక్షల యాభై ఐదు వేల నూట నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఐటమ్ నెం.1 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.10, సర్వే నెం. 380/1ఎ వద్ద గల 141.33 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : మలినేని బక్షయ్య గారి భూమి, విస్తీర్ణం 24 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.9 యొక్క స్థలం, విస్తీర్ణం 53 అడుగులు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అడుగులు.

ఐటమ్ నెం.2 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.11, సర్వే నెం. 380/1ఎ వద్ద గల 152.7 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 25 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.12 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు, దక్షిణం : సి.హెచ్ వెంకటేశ్వర్లు మరియు ఓ. లక్ష్మీ నారాయణ గార్ల రహదారి ఫార్మాటింగ్, విస్తీర్ణం 53 అడుగులు.

ఐటమ్ నెం.3 : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, కనుమళ్ల గ్రామం మరియు గ్రామ పంచాయితీ, ప్లాట్ నెం.12, సర్వే నెం. 380/1ఎ వద్ద గల 146.6 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కాకు రమేష్ బాబు గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, విస్తీర్ణం 24 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.13 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.11 యొక్క స్థలం, విస్తీర్ణం 55 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,65,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,26,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,650/-

3) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ కనుమర్తి వెంకటరావు, తండ్రి. కనుమర్తి లక్ష్మీ నరసింహం, ఇంటి నెం.4-117, యస్‌వి కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుంచాల విజయభాస్కర్ రెడ్డి, తండ్రి. గుంచాల వెంకటేశ్వర రెడ్డి, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 06.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.20,07,131/- (అక్షరాల ఇరవై లక్షల ఏడు వేల నూట ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, పెద్దదేవళ్లపల్లి గ్రామం @ బొమ్మలాపల్లి, సర్వే నెం.55 లోని ప్లాటు నెం.50 మరియు 51 లలోని 480 చ.గ.లు విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావదాస్తి శ్రీ గుంచాల విజయభాస్కరరెడ్డి, తండ్రి : జి.వెంకటేశ్వర రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాటు నెం.లు 60 మరియు 61 ల స్థలము, పడమర : 20 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాటు నెం.52 యొక్క స్థలము, దక్షిణం : 30 అడుగుల వెడల్పు రోడ్డు.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

4) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ కొల్లూరి సుధాకర్, తండ్రి. కె. హరినారాయణ, టాటా టవర్ వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ మారుబోయిన వెంకట రావు, తండ్రి. ఎమ్. మాలకొండయ్య, మసీదు వీధి, సింగరాయకొండ గ్రామం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.13,56,289/- (అక్షరాల పదమూడు లక్షల యాభై ఆరు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, సోమరాజుపల్లి గ్రామం & పంచాయితీ, ప్లాట్ నెం.25 మరియు 26, సర్వే నెం.594/బి2 వద్ద గల 325.00 చదరపు గజములలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కొల్లూరి సుధాకర్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల రోడ్డు, విస్తీర్ణం 53 అడుగులు, పడమర : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 64 అడుగులు, ఉత్తరం : వారిధి కాలువ, విస్తీర్ణం 50 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.24, విస్తీర్ణం 50 అడుగులు.

రిజర్వు ధర : రూ.9,95,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.99,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.9,950/-

5) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి, భర్త. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జూనియర్ హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ గుంచాల విజయ భాస్కర్ రెడ్డి, తండ్రి. జి. వెంకటేశ్వర రెడ్డి, ఇంటి నెం.4-40, వెంకటేశ్వర గిరిజన కాలనీ, మూలగుంటపాడు, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 21.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,81,638/- (అక్షరాల పంతొమ్మిది లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల ఊళ్లపాలెం గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 484 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి కోమట్ల లక్ష్మీ భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : కోమట్ల ప్రతాప్ రెడ్డి గారి స్థలం, పడమర : విశాఖపట్నం బాట యొక్క స్థలం, ఉత్తరం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.13,43,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,34,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.13,430/-

6) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి, తండ్రి. కె. రాజశేఖర్ రెడ్డి, ఇంటి నెం.5-238/ఎ, జూనియర్ హై స్కూల్ దగ్గర, బైరాగిమఠం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ అలవాల తిరుమల రెడ్డి, తండ్రి. ఎ. సుధాకర్ రెడ్డి, ఇంటి నెం.1-56, మూలగుంటపాడు గ్రామం, సింగరాయకొండ మండలం, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 27.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.19,90,256/- (అక్షరాల పంతొమ్మిది లక్షల తొంభై వేల రెండు వందల యాభై ఆరు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ప్రకాశం జిల్లా, సింగరాయకొండ మండలం, పాకల గ్రామం, సర్వే నెం.655 మరియు 657 వద్ద గల 435.60 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీ కోమట్ల ప్రతాప్ రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : పుల్లా శ్రీనివాసులు గారి స్థలం, పడమర : కోమట్ల లక్ష్మీ భారతి గారి స్థలం, ఉత్తరం : 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం : జిల్లా పరిషత్ హై స్కూల్ ప్లే గ్రౌండ్ యొక్క ప్రహరీ గోడ.

రిజర్వు ధర : రూ.12,09,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,20,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,090/-

7) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీ కోటు ప్రసాద్, తండ్రి. కోటు రమణయ్య, ఇంటి నెం.1-98, రామన్నపాలెం గ్రామం, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా-523109. 2) శ్రీమతి అత్తంటి భారతి, భర్త. ఎ నాగేంద్రరావు, 24-2-65, దూబగుంట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.21,88,924/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 24వ వార్డు, సమీప డి.నెం. 24-2-67/3, అసెస్‌మెంట్ నెం. 1033015324, సర్వే నెం. 81/16 లో 168 7/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఆర్‌సిసి రూఫ్ నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి అత్తంటి భారతి గారికి చెందినది. హద్దులు : తూర్పు : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 23.6 అడుగులు, పడమర : అత్తంటి శ్రీహరి నాయుడు గారి ఇల్లు, విస్తీర్ణం 23.6 అడుగులు, ఉత్తరం : అత్తంటి శ్రీనివాసరావు గారి స్థలం, విస్తీర్ణం 65 అడుగులు, దక్షిణం : మున్సిపాలిటీ రోడ్, విస్తీర్ణం 65 అడుగులు.

రిజర్వు ధర : రూ.14,04,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,40,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.14,040/-

8) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీమతి మోపరాల వెంకట రత్నమ్మ, భర్త. ఎమ్. మాధవరావు, ఇంటి నెం.21-09, చౌటపాలెం గ్రామం మరియు పోస్టు, పొన్నలూరు మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523109. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్, కద్దెపాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.17,39,364/- (అక్షరాల పదిహేడు లక్షల ముప్పై తొమ్మిది వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

షెడ్యూల్ ఆస్తి వివరములు : ప్రకాశం జిల్లా, బొమ్మలపల్లి @ పెదదేవళ్లపల్లి గ్రామం, ప్లాట్ నెం.45 మరియు 46, సర్వే నెం.55 లో 480 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస ఖాళీ స్థలం యావత్తు ఆస్తి శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.లు.65 మరియు 66 స్థలం, పడమర : రోడ్, ఉత్తరం : ప్లాట్ నెం.47 స్థలం, దక్షిణం : ప్లాట్ నెం.44 స్థలం.

రిజర్వు ధర : రూ.11,58,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,15,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,580/-

9) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) శ్రీమతి తన్నీరు మంగమ్మ యొక్క చట్టరీత్యా వారసులు, భర్త. టి. వెంకటేశ్వర్లు, ఊళ్లపాలెం కట్టింగ్ రోడ్డు, సింగరాయకొండ గ్రామం మరియు మండలం, ప్రకాశం జిల్లా-523101. 2) శ్రీ తన్నీరు వెంకట ప్రతాప్, తండ్రి. టి. వెంకటేశ్వర్లు, 7-378, శ్రీరామ్ నగర్ కద్దె పాలెం, సింగరాయకొండ, ప్రకాశం జిల్లా-523101.

డిమాండ్ నోటీసు తేది : 30.09.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 12.01.2024

బకాయి మొత్తం : రూ.17,95,411/- (అక్షరాల పదిహేడు లక్షల తొంభై ఐదు వేల నాలుగు వందల పదకొండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్.పి.ఎస్.ఆర్.నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, 2వ బ్లాక్, 7వ వార్డు, డి.నెం. 7-2-111, ప్లాట్ నెం.లు.16 మరియు 17, సర్వే నెం.768/1 వద్ద గల 240 చదరపు గజముల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం శ్రీమతి తన్నీరు మంగమ్మ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 20 అడుగుల వెడల్పు గల బజార్, విస్తీర్ణం 54 అడుగులు, పడమర : ప్లాట్ నెం.12 యొక్క స్థలం కొంతవరకు మరియు ప్లాట్ నెం.13 యొక్క స్థలం కొంతవరకు, విస్తీర్ణం 18 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.15 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.18 యొక్క స్థలం, విస్తీర్ణం 40 అడుగులు.

రిజర్వు ధర : రూ.12,40,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,24,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.12,400/-

10) ఋణగ్రహీత(లు)/సహ-హామీదారు(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు) : 1) శ్రీ వంతాయలపాటి ప్రసాద్, తండ్రి. వి. శ్రీరాములు, అనంతసాగరం గ్రామం, కందుకూరు మండలం, నెల్లూరు జిల్లా-523105. 2) శ్రీ అత్తంటి నాగేంద్రరావు, తండ్రి. ఎ. నారాయణ, ఇంటి నెం.24-2-65, దూబగుంట, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా-523105

డిమాండ్ నోటీసు తేది : 26.07.2023 — స్వాధీనం తీసుకున్న తేది : 16.12.2023

బకాయి మొత్తం : రూ.10,58,358/- (అక్షరాల పది లక్షల యాభై ఎనిమిది వేల మూడు వందల యాభై ఎనిమిది రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా, కందుకూరు టౌన్ మరియు మున్సిపాలిటీ, ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజ్ సమీపాన, ప్లాట్ నెం. 42, సర్వే నెం.158/3 మరియు 158/8 లో 524 8/9 చదరపు గజముల విస్తీర్ణం గల ఖాళీ ఇంటి స్థలం యావత్తు ఆస్తి శ్రీ వంతాయలపాటి ప్రసాద్ గారికి చెందినది. హద్దులు : తూర్పు : 25 అడుగుల వెడల్పు రోడ్, విస్తీర్ణం-47 అడుగులు, పడమర : కపిల తోట, విస్తీర్ణం - 53 అడుగులు, ఉత్తరం : ఘంటూరి శంకరయ్య మరియు ఇతరుల స్థలం కొంతమేర మరియు 12వ ఐటమ్ కొంతమేర విస్తీర్ణం-97 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.41 స్థలం, విస్తీర్ణం-104 అడుగులు.

రిజర్వు ధర : రూ.11,30,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,13,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.11,300/-

11) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) వ్యాపార చిరునామా: మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్, పార్ట్‌నర్స్ : 1) శ్రీ రావి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ పార్ట్‌నర్, 2) శ్రీమతి పిస్సింటి సుబ్బాయమ్మ, పార్ట్‌నర్, రిజిస్టర్డు/పరిపాలన కార్యాలయం: డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. యూనిట్/వర్క్స్ : ప్లాట్ నెం.97 & 98, ఇండస్ట్రియల్ పార్కు, సింగరాయకొండ-523101. 2) శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 3) శ్రీమతి పి సుబ్బాయమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 4) శ్రీ రావి రమణయ్య, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా. 5) శ్రీమతి రావి సుబ్బరత్నమ్మ, డి.నెం.1.47, శివాలయం దగ్గర, టంగుటూరు-523274, ప్రకాశం జిల్లా.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 09.07.2021

బకాయి మొత్తం : రూ.4,89,43,244/- (అక్షరాల నాలుగు కోట్ల ఎనభై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల నలభై నాలుగు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తి వివరములు : ఆస్తి నెం.1 : సింగరాయకొండ, ఇండస్ట్రియల్ పార్కు వద్ద సర్వే నెం. 1, ప్లాట్ నెం.97 & 98 వద్ద 4927.52 చదరపు గజముల విస్తీర్ణం గల భూమి మరియు భవనము (షెడ్‌తో కలిపి) మెస్సర్స్ వెంకటేశ్వర ఎంటర్‌ప్రైజెస్ వారికి చెందినది. హద్దులు : తూర్పు : రోడ్డు దక్షిణం : ప్లాట్ నెం.99, పడమర : ప్లాట్ నెం.88 & 90, ఉత్తరం : రోడ్డు

రిజర్వు ధర : రూ.95,84,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.9,58,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.95,840/-

ఆస్తి నెం.2 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & పంచాయితీ, తూర్పు ముఖంగా అలకూరపాడు రోడ్డు, సర్వే నెం.901/3, డి.నెం.1-83 దగ్గరలో, వార్డు నెం.1 వద్ద 697.00 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : అలకూరపాడు రోడ్డు, దక్షిణం : ఆర్.సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : రావూ రైస్‌మిల్ వారి యొక్క ఆస్తి.

రిజర్వు ధర : రూ.17,34,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.1,73,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.17,340/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, అయ్యప్ప గుడి దగ్గరలో (శివాలయం వీధి), డి.నెం.1-30 సమీపంలో, సర్వే నెం.1255 వద్ద 334.00 చదరపు గజముల విస్తీర్ణం గల నివాస స్థలం శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు: రోడ్డు, దక్షిణం: శ్రీ రావి సుబ్బారావు గారి ఆస్తి, పడమర : పంచాయితీ రోడ్డు, ఉత్తరం : పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర : రూ.8,32,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.83,200/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.8,320/-

ఆస్తి నెం.4 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె చిట్రగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1100/1, సర్వే నెం.1100 లో ఎకరా. 2.3575 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు: రావి సుబ్బారావు & ఇంటూర్లు భూమి, దక్షిణం: రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : రావి సుబ్బ కమలాకరరావు గారి భూమి.

రిజర్వు ధర : రూ.39,69,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,96,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.39,690/-

ఆస్తి నెం.5 : ప్రకాశం జిల్లా, టంగుటూరు గ్రామం & మండలం, మూసి రివర్ దగ్గర, కె చిట్రగుంట డొంక రోడ్, రావివారిపాలెం ఏరియా, సబ్ డివిజన్ నెం.1102/2, సర్వే నెం.1102 లో ఎకరా. 1.8858 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ రావి వెంకటేశ్వర్లు గారికి చెందినది. హద్దులు : తూర్పు : రావి సుబ్బారావు గారి భూమి, దక్షిణం : రావి సుబ్బారావు గారి భూమి, పడమర : డొంక, ఉత్తరం : పమిడి కోటయ్య గారి భూమి.

రిజర్వు ధర : రూ.31,73,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,17,300/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.31,730/-

12) దర్శి బ్రాంచ్ | బ్రాంచ్ మేనేజర్: శ్రీ ప్రతాప్ రెడ్డి | ఫోన్ : 99524 28320

ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ట్రేడర్స్, ఏకైక ప్రొప్రైటర్: శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, డి.నెం.14-404/34, సర్వే నెం.340/4ఎ, లంబాడి కాలనీ, దర్శి పంచాయితీ ఏరియా, అద్దంకి రోడ్డు, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 2) శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి, చిరునామా 1 : డి.నెం.14-171ఎ, పువ్వులమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా 2 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.36,37,73 & 74, ఈసీఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. 3) శ్రీమతి మూలే శ్యామల, భర్త: మూలే గోపాలరెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29,30,80 & 81, ఈసీఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247. (4) శ్రీ మూలే గోపాలరెడ్డి, తండ్రి: మూలే రత్తయ్య, చిరునామా 1 : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈసీఆర్ మోడల్ విలేజ్ వెంచర్, చింతలపాలెం రోడ్డుకు దక్షిణం వైపున మరియు దగ్గరలో, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247, చిరునామా 2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గరలో, అద్దంకి రోడ్డు, పువ్వులమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523247.

డిమాండ్ నోటీసు తేది : 05.04.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 27.07.2021

బకాయి మొత్తం : రూ.1,65,96,052/- (అక్షరాల ఒక కోటి అరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఐటమ్ నెం.1 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసీఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.432 సెమీ-అర్బన్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాలరెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి యస్‌ఆర్‌ఓ, నందు రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.439 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.433 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.431 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.2 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసీఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.433 సెమీ-అర్బన్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాలరెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి యస్‌ఆర్‌ఓ, నందు రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.438 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.434 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.432 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.3 : దర్శి, చింతలపాలెం రోడ్డు, సర్వే నెం.726/5బి వద్ద ఈసీఆర్ మోడల్ విలేజ్ లోని సుమారు 238.33 చ.గ.లు విస్తీర్ణం గల ప్లాటు నెం.434 సెమీ-అర్బన్ ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఖాళీ స్థలము తనఖాలో ఉన్న టైటిల్ డీడ్స్ ప్రకారం శ్రీమతి మూలే శ్యామల, భర్త : ఎమ్.గోపాలరెడ్డి, నివాసం : దర్శి వారికి చెందిన ఆస్తి. (దర్శి యస్‌ఆర్‌ఓ, నందు రిజిస్టర్డ్ సేల్ డీడ్ తేది.16-07-2015 నాటి డాక్యుమెంట్ నెం.3931/2015 ప్రకారం) హద్దులు : తూర్పు : ప్లాటు నెం.437 యొక్క స్థలము-ఈవైపున 33 అడుగులు, దక్షిణం : ప్లాటు నెం.435 యొక్క స్థలము - ఈ వైపున 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు - ఈ వైపున 33 అడుగులు, ఉత్తరం : ప్లాటు నెం.433 యొక్క స్థలము- ఈ వైపున 65 అడుగులు.

ఐటమ్ నెం.4: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.435తో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: ప్లాట్ నెం.436 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., దక్షిణం: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 65 అ., పడమర: 33 అడుగుల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.434 యొక్క స్థలం - ఈ వైపు 65 అ.

ఐటమ్ నెం.5: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.436తో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 36.2 అ., దక్షిణం: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 53.4 అ., పడమర: ప్లాట్ నెం.435 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.437 యొక్క స్థలం - ఈ వైపు 73 అ.

ఐటమ్ నెం.6: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.437తో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు - ఈ వైపు 36.2 అ., దక్షిణం: ప్లాట్ నెం.436 యొక్క స్థలం - ఈ వైపు 73 అ., పడమర: ప్లాట్ నెం.434 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.438 యొక్క స్థలం - ఈ వైపు 97.6 అ.

ఐటమ్ నెం.7: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.438తో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 36.2 అ., దక్షిణం: ప్లాట్ నెం.437 యొక్క స్థలం - ఈ వైపు 97.6 అ., పడమర: ప్లాట్ నెం.433 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.439 యొక్క స్థలం - ఈ వైపు 93.9 అ.

ఐటమ్ నెం.8: దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈసీఆర్ మోడల్ విలేజ్, ప్లాట్ నెం.439తో సర్వే నెం.726/5బి వద్ద 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలం యొక్క టైటిల్ డీడ్ శ్రీమతి మూలే శ్యామల భర్త: ఎమ్.గోపాల రెడ్డి, నివాసం : దర్శి (దర్శి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో గల అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం) గారికి చెందినది. హద్దులు: తూర్పు: 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 35.9 అ., దక్షిణం: ప్లాట్ నెం.438 యొక్క స్థలం - ఈ వైపు 93.9 అ., పడమర: ప్లాట్ నెం.432 యొక్క స్థలం - ఈ వైపు 33 అ., ఉత్తరం: ప్లాట్ నెం.440 యొక్క స్థలం - ఈ వైపు 80.1 అడుగులు.

రిజర్వు ధర : రూ.80,80,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,08,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.80,800/-

13) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ లక్ష్మి ఏజెన్సీస్ ఏకైక ప్రొప్రయిటర్ శ్రీ మూలె గోపాల్ రెడ్డి, ఇంటి నెం.14-215/1, పువ్వులమిట్ట, అద్దంకి రోడ్డు, దర్శి మండలం, ప్రకాశం జిల్లా-523247. 2) శ్రీ మూలే గోపాల రెడ్డి, తండ్రి. మూలే రత్తయ్య, చిరునామా-1 : సర్వే నెం. 726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. చిరునామా-2 : డి.నెం.14/215/1, ఆటోనగర్ దగ్గర, అద్దంకి రోడ్డు, పువ్వులమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 3) శ్రీ ఇస్తలమూడి చెన్నా రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి, చిరునామా-1 : 14-171ఎ, పువ్వులమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : సర్వే నెం. 726/1, 726/2, ప్లాట్ నెం.లు.36, 37, 73 & 74, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247. 4) శ్రీ ఇస్తలమూడి రాజా రామి రెడ్డి, తండ్రి. బ్రహ్మా రెడ్డి చిరునామా-1 : డి.నెం.2-53, రెడ్డి పాలెం, పైడిపాడు, ప్రకాశం జిల్లా-523271. చిరునామా-2 : ప్లాట్ నెం.1, సర్వే నెం.68/1ఎ2, డి.నెం.4-185 దగ్గర, పువ్వులమిట్ట, దర్శి గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా-523247. 5) శ్రీమతి మూలే శ్యామల, భర్త. మూలే గోపాల రెడ్డి, చిరునామా : సర్వే నెం.726/1, 726/2, ప్లాట్ నెం.లు.29, 30, 80 & 81, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామం వెంచర్, దక్షిణం వైపు ఏరియా దగ్గర నుండి చింతలపాలెం రోడ్డు, దర్శి (గ్రామం & మండలం), ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్-523247.

డిమాండ్ నోటీసు తేది : 29.07.2021 — స్వాధీనం తీసుకున్న తేది : 02.11.2021

బకాయి మొత్తం : రూ.1,15,24,765/- (అక్షరాల ఒక కోటి పదిహేను లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల అరవై ఐదు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఆస్తి-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.లు.426, 427, 428, 429, 430, 431, 440, 441, 442 & 443 సంబంధి మొత్తము 2274.99 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి

ఐటమ్-1 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.426 సంబంధి 252.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 75.6 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 61.9 అడుగులు.

ఐటమ్-2 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.427 సంబంధి 303.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.428, 443 యొక్క స్థలం-ఈ భాగము 88.8 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.426 యొక్క స్థలం-ఈ భాగము 75.6 అడుగులు.

ఐటమ్-3 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.. 428 సంబంధి 165.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.443 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 45 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 45 అడుగులు.

ఐటమ్-4 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.లు.429 సంబంధి 183.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.442 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, దక్షిణం: 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.428 యొక్క స్థలం-ఈ భాగము 65 అడుగులు.

ఐటమ్-5 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.430 సంబంధి 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.441 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.431 యొక్క స్థలం-ఈ భాగము 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 65 అడుగులు.

ఐటమ్-6 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.431 సంబంధి 238.33 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.440 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.432 యొక్క స్థలం-ఈ భాగము 65 అడుగులు, పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.430 యొక్క స్థలం-ఈ భాగము 65 అడుగులు.

ఐటమ్-7 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.440 సంబంధి 268.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.439 యొక్క స్థలం-ఈ భాగము 80.1 అడుగులు, పడమర : ప్లాట్ నెం.431 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.441 యొక్క స్థలం-ఈ భాగము 65.7 అడుగులు.

ఐటమ్-8 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.441 సంబంధి 217.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.440 యొక్క స్థలం-ఈ భాగము 65.7 అడుగులు, పడమర : ప్లాట్ నెం.430 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.442 యొక్క స్థలం-ఈ భాగము 52.4 అడుగులు.

ఐటమ్-9 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.442 సంబంధి 221.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.441 యొక్క స్థలం-ఈ భాగము 67.4 అడుగులు, పడమర : ప్లాట్ నెం.429 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.443 యొక్క స్థలం-ఈ భాగము 53.6 అడుగులు.

ఐటమ్-10 : ప్రకాశం జిల్లా, దర్శి, చింతలపాలెం రోడ్డు, ఈ.సి.ఆర్. మోడల్ గ్రామము యొక్క సర్వే నెం.726/5బి వద్ద గల, ప్లాటు నెం.443 సంబంధి 189.00 చదరపు గజముల విస్తీర్ణం గల సెమీ-అర్బన్ నివాసయోగ్యమైన ఖాళీ స్థలము శ్రీమతి మూలే శ్యామల, భర్త. ఎమ్. గోపాల్ రెడ్డి గారికి చెందిన (రిజిస్టర్డ్ అమ్మకము దస్తావేజు తేది.16.07.2015, దస్తావేజు నెం.3931/2015, ఎస్.ఆర్.ఓ. దర్శి వారి ప్రకారం) సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన ఆస్తి హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ భాగము 35.9 అడుగులు, దక్షిణం : ప్లాట్ నెం.442 యొక్క స్థలం-ఈ భాగము 58.6 అడుగులు, పడమర : ప్లాట్ నెం.428 యొక్క స్థలం-ఈ భాగము 33 అడుగులు, ఉత్తరం : ప్లాట్ నెం.427 యొక్క స్థలం-ఈ భాగము 44.6 అడుగులు.

రిజర్వు ధర : రూ.84,89,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.8,48,900/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.85,000/-

14) ఋణగ్రహీత(లు)/తనఖాదారు(లు)/హామీదారు(లు)/సహ-హామీదారు(లు) : 1) మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటి, దర్శి, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు సెక్రటరీ మరియు కరస్పాండెంట్, శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, సత్రం వీధి, దర్శి. 2) శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి - సెక్రటరీ & కరస్పాండెంట్ చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 3) శ్రీ మూలే గోపాల్ రెడ్డి, తండ్రి : రత్తయ్య, ట్రెజరర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 4) శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి, తండ్రి : ఇ.బ్రహ్మారెడ్డి, ప్రెసిడెంట్, చిరునామా : 14-185, పూవులమెట్ల, అద్దంకి రోడ్, దర్శి. 5) శ్రీ ఇస్తలమూడి బ్రహ్మారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూవులమెట్ల, అద్దంకి రోడ్, దర్శి. 6) శ్రీమతి ఇస్తలమూడి రమణమ్మ, భర్త : ఇ.బ్రహ్మారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూవులమెట్ల, అద్దంకి రోడ్, దర్శి. 7) శ్రీమతి మూలే శ్యామల, భర్త : మూలే గోపాల్ రెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-215/1, అద్దంకి రోడ్, ఆటో నగర్, దర్శి-523247. 8) శ్రీమతి ఇస్తలమూడి రాగలత, భర్త : ఇస్తలమూడి చెన్నారెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 9) శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి, తండ్రి : సుబ్బారాయుడు - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : ఇ.సి.ఆర్. మోడల్ గ్రామం, చింతలపాలెం రోడ్, దర్శి-523247. 10) శ్రీమతి కొమ్మనేని మాధవి హారిక, భర్త : శ్రీ ఇస్తలమూడి రాజారామిరెడ్డి - ఎగ్జిక్యూటివ్ మెంబర్, చిరునామా : 14-185, పూవులమెట్ల, అద్దంకి రోడ్, దర్శి. 11) శ్రీ రావి సూరిబాబు, తండ్రి : శ్రీ రాఘవరావు, గరికపాలెం గ్రామం, కాకుమాను మండలం, గుంటూరు జిల్లా.

డిమాండ్ నోటీసు తేది : 02.05.2022 — స్వాధీనం తీసుకున్న తేది : 17.08.2022

బకాయి మొత్తం : రూ.1,65,96,052/- (అక్షరాల ఒక కోటి అరవై ఐదు లక్షల తొంభై ఆరు వేల యాభై రెండు రూపాయలు మాత్రమే) తదుపరి జమకూడు వడ్డీ, కాస్ట్స్ మరియు వ్యయాలతో సహా.

స్థిరాస్తుల వివరములు : ఆస్తి నెం.1 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, పొదిలి రోడ్డు, రాజేంద్రం, సర్వే నెం.216/2 & 216/3 లలోని 18392 చ.గ.లు విస్తీర్ణం గల భూమి మరియు స్కూల్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన మెస్సర్స్ శ్రీ అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ వారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.368/2001, తేది.30-03-2001 మరియు దస్తావేజు నెం.369/2001, తేది.30-03-2001 ప్రకారం) హద్దులు : తూర్పు : సర్వే నెం.216/4 లోని దర్శి - అంజనీపుత్ర ఎడ్యుకేషనల్ సొసైటీ, సెక్రటరీ మరియు కరస్పాండెంట్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న ఇస్తలమూడి చెన్నారెడ్డి గారి స్థలము, దక్షిణం : దారం లక్ష్మిరెడ్డి గారి భూమి, పడమర : వీరం రెడ్డి సుబ్బారెడ్డి గారి భూమి, ఉత్తరం : సావిత్రమ్మ గారి భూమి.

రిజర్వు ధర : రూ.4,40,10,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.44,01,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.4,40,100/-

ఆస్తి నెం.2 : దర్శి, పువ్వులమిట్ట, సమీప డోర్ నెం.14-185తో, సర్వే నెం.68/1ఎ2 వద్ద సుమారు 204.44 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ ఖాళీ స్థలము మరియు రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము టైటిల్ డీడ్స్ సమాన నిష్పత్తిలో తనఖా ఉంచబడిన శ్రీ ఇస్తలమూడి రాజా రామిరెడ్డి, తండ్రి : బ్రహ్మారెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3394/2014, తేది.27-09-2014 ప్రకారం) హద్దులు : తూర్పు : మారం శ్రీనివాసరెడ్డి గారి మిగిలిన స్థలము, దక్షిణం : కొండ బాట మరియు ఎమ్.శ్రీనివాసరెడ్డి, పడమర : 18 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం : కె.మాధవి హారిత గారి స్థలము (ఈ సర్వే నెం.లోని).

రిజర్వు ధర : రూ.43,00,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.4,30,000/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.43,000/-

ఆస్తి నెం.3 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం మరియు గ్రామం, ఈసీఆర్ వెంచర్‌కు తూర్పు వైపున సమీప డోర్ నెం.14-410, సర్వే నెం.340/3ఎ వద్ద 203.28 చ.గ.లు విస్తీర్ణం గల సెమీ-అర్బన్ రెసిడెన్షియల్ ఖాళీ స్థలము మరియు అందలి రెసిడెన్షియల్ గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ భవనము సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందిన ఆస్తి.(దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.1710/2014, తేది.01-07-2014 ప్రకారం) హద్దులు : తూర్పు : రోడ్డు, దక్షిణం : పిచ్చుక లక్ష్మీనారాయణ రెడ్డి మరియు ఇతరుల స్థలము, పడమర : గోగు వెంకయ్య గారి భూమి, ఉత్తరం : ప్లాటు నెం.05 లోని పి.వెంకట రెడ్డి గారి స్థలము.

రిజర్వు ధర : రూ.36,45,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,64,500/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.36,450/-

ఆస్తి నెం.4 : ప్రకాశం జిల్లా, దర్శి మండలం, చింతలపాలెం, ఈసీఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726/1, 726/2 వద్ద 4 ప్లాట్ నెం.లు. 36, 37, 73, 74తో (ప్రతి ప్లాట్ విస్తీర్ణం 165 చ.గ.లు) 660.00 చదరపు గజముల విస్తీర్ణంలో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ-అర్బన్ నివాస ఖాళీ స్థలము మరియు అందుగల నివాస త్రిండి అంతస్తు భవనం శ్రీ ఇస్తలమూడి చెన్నారెడ్డి గారికి చెందినది.(దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.4917/2018, తేది.12.07.2018 మరియు రెండవ దస్తావేజు నెం.4928/2018, తేది.12.07.2018 ప్రకారం). హద్దులు : తూర్పు : 33 అ. వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., దక్షిణం : 33 అ. వెడల్పు రోడ్డు -ఈ వైపు 90 అ., పడమర : 33 అడుగుల వెడల్పు రోడ్డు-ఈ వైపు 66 అ., ఉత్తరం : ప్లాట్ నెం.35 మరియు 75 యొక్క స్థలం-ఈ వైపు 90 అ.

రిజర్వు ధర : రూ.64,64,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.6,46,400/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.64,640/-

ఆస్తి నెం.5 : చింతలపాలెం గ్రామమునకు దక్షిణ ముఖంగా, దర్శి, ఈసీఆర్ మోడల్ గ్రామం, వార్డు నెం.14, సర్వే నెం.726, సబ్ డివిజన్ చేసిన తరువాత 726/5బి వద్ద ప్లాట్ నెం.లు.389, 390, 420, 421తో 1215.48 చదరపు గజముల విస్తీర్ణంతో సమాన నిష్పత్తిలో తనఖా ఉంచిన టైటిల్ డీడ్స్ సెమీ అర్బన్ నివాస డీటీసీపీ వారు ఆమోదించిన 4 ఖాళీ ప్లాట్స్ శ్రీమతి మూలే శ్యామల భర్త: మూలే గోపాలరెడ్డి గారికి చెందినది. (దర్శి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో రిజిస్టర్డు కాబడిన అమ్మకపు దస్తావేజు నెం.3931/2015, తేది.16.07.2015 ప్రకారం). ఐటమ్ ఎ: ప్లాట్ నెం.389నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.421 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం : ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి) -ఈ వైపు 70 అ., పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.388 యొక్క స్థలం-ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.389 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు. ఐటమ్ బి: ప్లాట్ నెం.390నకు హద్దులు : తూర్పు : ప్లాట్ నెం.420 యొక్క స్థలం-ఈ వైపు 33 అ., దక్షిణం : 33 అడుగుల రోడ్డు -ఈ వైపు 70 అ., పడమర : 33 అడుగుల రోడ్డు-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ) -ఈ వైపు 70 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.390 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 256.66 చ.గ.లు. ఐటమ్ సి: ప్లాట్ నెం.420నకు హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : 33 అడుగుల రోడ్డు -ఈ వైపు 100.90 అ., పడమర : ప్లాట్ నెం.390 యొక్క స్థలం (ఐటమ్ నెం.బి)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.421 యొక్క స్థలం (ఐటమ్ నెం.డి) -ఈ వైపు 87 అ. ఈ పై హద్దులలో ప్లాట్ నెం.420 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 358.47 చ.గ.లు. ఐటమ్ డి: ప్లాట్ నెం.421నకు హద్దులు : తూర్పు : 40 అడుగుల రోడ్డు-ఈ వైపు 35.90 అ., దక్షిణం : ప్లాట్ నెం.420 యొక్క స్థలం (ఐటమ్ నెం.సి) -ఈ వైపు 87 అ., పడమర : ప్లాట్ నెం.389 యొక్క స్థలం (ఐటమ్ నెం.ఎ)-ఈ వైపు 33 అ., ఉత్తరం : ప్లాట్ నెం.422 యొక్క స్థలం -ఈ వైపు 73 అ.

ఈ పై హద్దులలో ప్లాట్ నెం.421 యొక్క ఖాళీ స్థలం విస్తీర్ణం 343.60 చ.గ.లు.

రిజర్వు ధర : రూ.39,88,000/- | ధరావత్తు (రిజర్వు ధరలో 10%) : రూ.3,98,800/- | బిడ్ పెంపుదల మొత్తం : రూ.39,880/-

(మిగతా IIవ పేజీలో)

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీ నాయకుల నిరసన


అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

పెద్దదోర్నాల: విజయవాడలోని సామాజిక న్యాయ మహాశిల్పంపై దుండగులు దాడి చేసి శిలా ఫలకంలో ఉన్న అక్షరాలను ధ్వంసం చేయడాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్ర తీవ్రంగా ఖండించింది. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా రమణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు సోమవారం కొవ్వత్తులతో నిరసన వ్యక్తం చేశారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జై భీమ్.. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ శిలాఫలకం ధ్వంసం చేయటం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. నిరసన కార్యక్రమంలో సర్పంచ్ చిత్తూరి హారిక, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, లాలూనాయక్, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, పవన్‌కుమార్, గుండారెడ్డి రమణారెడ్డి, కోడి మోహన్, మాండ్ల వెంకటేశ్వర్లు, వడ్లమూడి వెంకటేశ్వర్లు, కోడి యేసోబు, నాగేంద్రబాబు, దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భారత్ సంచార్ భళా

ప్రైవేట్ టెలికాం కంపెనీలు టారిఫ్ పెంచిన నేపథ్యంలో వినియోగదారులు భారత్ సంచార్ భళా అంటున్నారు. బీఎస్ఎన్ఎల్ వైపు దృష్టి సారిస్తున్నారు. ప్రైవేట్ టెలికాం కంపెనీల కన్నా రీచార్జిల భారం బీఎస్ఎన్ఎల్‌లో బాగా తక్కువగా ఉండటమే ఇందుకు కారణం. దీనికి తోడు 4జీ సేవలు అందుబాటులో ఉండటంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్ వైపు మొగ్గు చూపుతున్నారు.

- జనం చూపు బీఎస్ఎన్ఎల్ వైపు
- ప్రైవేటు కంపెనీల టారిఫ్ ధరలు పెంచడమే కారణం
- తక్కువ ధరలకు టారిఫ్‌లు ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ
- క్రమంగా పెరుగుతోన్న బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సంఖ్య
- గతంలో నెలకు మూడు వేల సిమ్ కార్డులు కొనుగోలు
- ప్రస్తుతం 12 వేల కనెక్షన్‌లు.. నాలుగు రెట్లు పెరుగుదల
- పుంజుకున్న ఫైబర్ నెట్ కనెక్షన్‌లు, మూడేళ్లలో 8,500 ఫైబర్ నెట్ కనెక్షన్‌లు



ఒంగోలు సెంట్రల్: మొబైల్ ఫోన్ ఇప్పుడు దాదాపు అందరి చేతిలోనూ ఒదిగిపోయింది. ఇది లేకుండా ఒక్క నిముషం కూడా ఉండలేని పరిస్థితికి ప్రజలను నెట్టేసింది. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఒక్కరూ దీనికి దాసులే. అందులో ఇంటర్ నెట్ ద్వారా సోషల్ మీడియాలో వచ్చే రీల్స్ చూస్తూ, ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో లైక్‌లు కామెంట్లు పెడుతూ కాలం తెలియకుండా జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువే. ప్రజల అలవాటును అలుసుగా తీసుకున్న ప్రైవేట్ టెలికాం కంపెనీలు ఇటీవల ఇబ్బడి ముబ్బడిగా టారిఫ్‌లు పెంచేశాయి. దీంతో చౌకగా టారిఫ్‌లు లభించే భారత ప్రభుత్వ సంస్థ బీఎస్ఎన్ఎల్ వైపు అందరి చూపు మళ్లుతోంది.

బీఎస్ఎన్ఎల్ సంస్థ సేవలు పొందాలంటే ఒకప్పుడు చాలా మంది పెదవి విరిచే వారు. ఇప్పుడు అదే బీఎస్ఎన్ఎల్ సేవలు కావాలంటూ పరుగులు తీస్తున్నారు. ఇప్పటి వరకు ప్రైవేటు కంపెనీల నుంచి వస్తున్న పోటీలు తట్టుకోలేక చతికిలబడిన సంస్థ ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీలు అమాంతం టారిఫ్‌లు పెంచేయడంతో కస్టమర్లను ఆకర్షిస్తోంది. కొన్ని రోజులుగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయాలు, ప్రత్యేక శిబిరాల వద్ద జనం అధిక సంఖ్యలో కనిపిస్తుండటమే దీనికి నిదర్శనం. ప్రైవేటు కంపెనీల కంటే టారిఫ్‌లు తక్కువగా ఉండటమే దీనికి కారణం. కనీసం రూ.108 తో రోజుకు 1 జీబీ డేటా చొప్పున 60 రోజుల వాలిడిటీ ప్లాన్ అందుబాటులో ఉంది. ఇతర ప్లాన్‌లూ చవకగా ఉన్నాయి. ఇదే సమయంలో ప్రైవేట్ నెట్‌వర్క్‌లో నెలకు రూ.349 దాకా ఖర్చవుతోంది. ఇది సామాన్యులకు భారంగా మారింది.

అందుకే బీఎస్ఎన్ఎల్ వైపు ఎక్కువ మంది తిరిగి చూస్తున్నారు. సాధారణంగా ప్రతి నెలా 2 నుంచి 3 వేల కలెక్షన్‌లు ఇచ్చే బీఎస్ఎన్ఎల్ గత నెల ఏకంగా 12 వేల కనెక్షన్‌లు ఇచ్చిందంటే దానికి వస్తున్న డిమాండ్‌ను అంచనా వేయవచ్చు. డిమాండ్‌కు తగ్గట్టుగా ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలో బీఎస్ఎన్ఎల్ సంస్థ దాదాపు 271 టవర్స్ సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తోంది. అందులో 27 టవర్స్‌లో 4జీ ఇన్‌స్టలేషన్ కూడా పూర్తయింది. అక్టోబర్ నాటికి అన్ని టవర్స్ 4జీ సేవలు అందించనున్నాయి.

వర్షాకాలం బంపర్ ఆఫర్లు:

మాన్‌సూన్ ఆఫర్ ద్వారా కొత్తగా కనెక్షన్ తీసుకునే వారికి ఆ నెలలో పూర్తి ఉచితంగా సర్వీసు ఇస్తూ తర్వాత మూడు నెలలు రూ.50 లేదా రూ.100 డిస్కౌంట్ ఇవ్వనున్నారు. ఈ ఆఫర్‌తో ఫైబర్ బేసిక్ నియో ప్లాన్ (రూ.449 ప్లాన్) తీసుకున్న వారికి 50 ఎంబీపీఎస్ స్పీడుతో అన్‌లిమిటెడ్ డేటాను ఇస్తూ మొదటి నెల ఉచిత సర్వీసు, తర్వాత మూడు నెలలు రూ.50 డిస్కౌంట్ ఇవ్వనున్నారు. ఫైబర్ బేసిక్ ప్లాన్ తీసుకున్న వారికి 60 ఎంబీపీఎస్ స్పీడుతో అన్‌లిమిటెడ్ ఇంటర్ నెట్‌తో పాటు మూడు నెలలకు రూ.100 డిస్కౌంట్ ఇవ్వనున్నారు. ఈ మేరకు జిల్లాలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు.

ఎఫ్‌టీటీహెచ్ ద్వారా అత్యంత వేగవంతమైన ఇంటర్ నెట్ సేవలు:
ఫైబర్ టు ది హోమ్ ద్వారా 30 ఎంబీపీఎస్ నుంచి 300 ఎంబీపీఎస్ వరకు అత్యధిక స్పీడుతో రూ.449 నుంచి రూ.2200 వరకు వివిధ ప్లాన్ ద్వారా ఫైబర్ ఇంటర్ నెట్ సేవలను టెలికాం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్ విధానం ద్వారా అందిస్తోంది. జిల్లాలో 2021 సంవత్సరంలో ప్రారంభమై ఇప్పటికే 8,500 ఫైబర్ నెట్ కనెక్షన్‌లు ఉన్నాయి. మరిన్ని కనెక్షన్‌లు పెంచేందుకు బీఎస్ఎన్ఎల్ కృషి చేస్తోంది.

బీఎస్ఎన్ఎల్‌లో ఆకర్షణీయమైన ప్యాకేజీలు



వినియోగదారులపై భారం పడకుండా ఆకర్షణీయమైన ప్యాకేజీలు అందుబాటులోనికి వచ్చాయి. నెలకు కేవలం రూ.200 రీచార్జ్‌తో 2 జీబీ డేటా, అన్ లిమిటెడ్ కాల్స్ ఉన్నాయి. సంస్థ వైపు మొగ్గు చూపుతున్న వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అక్టోబర్ నెలాఖరుకు జిల్లాలో 4జీ సేవలు అందుబాటులోనికి వస్తాయి.
– డీ రాంబాబు, డీఈ, బీఎస్ఎన్ఎల్, ఒంగోలు

బీఎస్ఎన్ఎల్‌కు పెరుగుతున్న ఆదరణ



భారత ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ బీఎస్ఎన్ఎల్ పట్ల ఆదరణ పెరుగుతోంది. మొబైల్, ఫైబర్ ఇంటర్ నెట్ సేవల్లో బీఎస్ఎన్ఎల్ గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఇటీవల ప్రైవేట్ కంపెనీలు భారీగా టారిఫ్‌లు పెంచడంతో మొబైల్ వినియోగదారులు భారీ ఎత్తున బీఎస్ఎన్ఎల్ సర్వీస్‌కు పోర్ట్ ఇన్ అవుతున్నారు. కొత్త కస్టమర్లు కూడా బీఎస్ఎన్ఎల్ సర్వీసులను తీసుకునేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. బీఎస్ఎన్ఎల్ కూడా 4జీ సేవలతో పాటు 5జీ సేవలు కూడా అందుబాటులోకి తీసుకురావటానికి కృషి చేస్తోంది.
– షేక్ అజీర్, డిప్యూటీ జనరల్ మేనేజర్, బీఎస్ఎన్ఎల్, ప్రకాశం జిల్లా

మృతదేహానికి పోస్టుమార్టం


మృతుడు అట్లూరి రత్తయ్య

కనిగిరి రూరల్: పట్టణంలోని దస్తగిరి స్వామి గ్రానైట్ క్వారీలో ఆదివారం రాత్రి గ్రానైట్ రాయి లోడ్ చేసే క్రమంలో రాయి ఒక వైపు ఒరిగింది. ఈ ఘటనలో లారీకి, క్వారీ ర్యాంపునకు మధ్యలో ఇరుక్కుని లారీ డ్రైవర్ అట్లూరి రత్తయ్య (41) మృతి చెందినట్లు ఎస్సై టీ త్యాగరాజు తెలిపారు. మృతుడిది ఇంకొల్లు మండలం ఇడుపులపాడు గ్రామం. మృతుడి కుమారుడు రమేష్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు సోమవారం మృతదేహానికి పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

బంగారు ఆభరణాలు అపహరణ

కనిగిరి రూరల్: మహిళ చేతిలో సంచిని కత్తిరించి అందులోని బంగారు ఆభరణాలు, నగదు అపహరించుకెళ్లిన సంఘటన సోమవారం రాత్రి కనిగిరిలో జరిగింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు వెలిగండ్ల మండలం కంకణంపాడు గ్రామానికి చెందిన వెంగమ్మ శుభకార్యం నిమిత్తం ఇంట్లోని పాత బంగారు వస్తువులు మార్చుకుని కొత్త వస్తువులు తయారు చేయించుకునేందుకు కనిగిరి పట్టణానికి వచ్చింది. ఈక్రమంలో ప్రధాన రోడ్డులోని బంగారు దుకాణం వద్దకు వెళ్లి చూసుకునే సరికి సంచి కత్తిరించి అందులోని చెవి సవర్లు, కమ్మలు వగైరా బంగారు వస్తువులు (సుమారు రెండున్నర సవర), రూ.3 వేల నగదును దొంగలు అపహరించినట్లు గుర్తించింది. ఈమేరకు బాధితురాలు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

విద్యుత్ బిల్లులు కట్టండిలా,.

- ఆర్‌బీఐ నిబంధనలతో యూపీఐ చెల్లింపులకు చెల్లు
- సెంట్రల్ పవర్ మొబైల్ యాప్ ద్వారా చెల్లింపులు

బేస్తవారిపేట: విద్యుత్ బిల్లులను ఇప్పటి వరకు ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్‌లలో చెల్లిస్తున్నారు. రిజర్వ్ బ్యాంక్ నిబంధనల ప్రకారం జూలై ఒకటి 2024 నుంచి ఈ చెల్లింపు కుదరదు. యూపీఐ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపునకు ఏపీసీపీడీసీఎల్ స్వస్తిపలికింది. ఇక నుంచి కేవలం ఏపీసీపీడీసీఎల్ వెబ్‌సైట్, సెంట్రల్ పవర్ మొబైల్ యాప్‌ల ద్వారా మాత్రమే చెల్లింపులకు అవకాశం కల్పించింది. థర్డ్‌పార్టీ యాప్‌ల ద్వారా విద్యుత్ బిల్లుల చెల్లింపులను నిలిపివేసింది.

కౌంటర్లు యాధాతథం...

విద్యుత్ బిల్లులు చాలా మంది విద్యుత్ రెవెన్యూ కేంద్రాల్లోని కౌంటర్లలో చెల్లిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకు ఒకసారి ఏపీసీపీడీసీఎల్ సిబ్బంది వచ్చి విద్యుత్ బిల్లులు కట్టించుకుంటారు. ఈ రెండు విధానాలు యథాతథంగా కొనసాగుతాయి.

సెంట్రల్ పవర్ మొబైల్ యాప్...

ప్రస్తుతం అందరి చేతుల్లో స్మార్ట్ ఫోన్ అందుబాటులో ఉన్న నేపథ్యంలో ఆర్థిక లావాదేవీలన్నీ ఫోన్ పే, జీపే, పేటీఎం వంటి మొబైల్ యాప్‌లలోనే చెల్లిస్తున్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించడం సులభంగా ఉండటంతో చాలామంది వినియోగదారులు ఆ విధానంలోనే కడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీసీపీడీసీఎల్ ప్రవేశపెట్టిన సెంట్రల్ పవర్ మొబైల్ యాప్ కూడా చాలా సులభంగానే ఉంది. సెల్‌ఫోన్ వినియోగదారులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి సెంట్రల్ పవర్ మొబైల్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ డౌన్‌లోడ్ అయ్యాక మీ విద్యుత్ బిల్లుకు లింకైన సెల్‌నంబర్‌ను నమోదు చేయాలి. అప్పుడు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదు చేసిన తర్వాత మీ పదహారు అంకెల విద్యుత్ కనెక్షన్ నెంబర్ అడుగుతుంది. దానిని నమోదు చేసిన తర్వాత మీ యాప్ సిద్ధమవుతుంది. యాప్‌లో యాడ్ సర్వీస్, బిల్ పే, కస్టమర్ కేర్, కంజప్షన్, కనెక్ట్, పేమెంట్ హిస్టరీ, ఆధార్ లింక్, మై యూసేజ్, సప్లై పొజిషన్ వంటి తొమ్మిది రకాల సేవలు ఉంటాయి. వాటిలో మీకు ఏది అవసరమైతే అది వాడుకోవచ్చు. ముఖ్యంగా ఈ యాప్ వల్ల బాగా ఉపయోగం ఏమిటంటే మై యూసేజ్‌లోనికి వెళ్లి నెల మధ్యలో అప్పటి వరకు మనం ఎన్ని యూనిట్లు విద్యుత్ వాడుకున్నామో చూసి నమోదు చేస్తే బిల్లు చూపిస్తుంది. అద్దె ఇంటిలో ఉంటూ నెల మధ్యలో ఖాళీ చేసి మధ్యలో వెళ్లిపోయే వారికి ఎంత బిల్లు కట్టాలో ఖచ్చితమైన సమాచారం వస్తుంది. పేమెంట్ హిస్టరీలో మనం చెల్లించిన పాత బిల్లుల సమాచారం కూడా లభిస్తుంది. సెంట్రల్ పవర్ మొబైల్ యాప్‌లో డబ్బులు చెల్లించే సమయంలో డెబిట్ కార్డు, క్రెడిట్ కార్డు, యూపీఐ యాప్‌లు, నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లించే అవకాశం ఉంటుంది.



విద్యుత్‌శాఖ రూపొందించిన క్యూఆర్‌కోడ్



సెంట్రల్ పవర్ యాప్

రిజర్వ్ బ్యాంకు ఆదేశాల మేరకు



రిజర్వ్ బ్యాంకు ఆదేశాల ప్రకారం ఈ నెల నుంచి ఖచ్చితంగా సెంట్రల్ పవర్ మొబైల్ యాప్, లేదా ఏపీసీపీడీసీఎల్ వెబ్‌సైట్‌లో మాత్రమే విద్యుత్ బిల్లులు చెల్లించాలి. స్మార్ట్‌ఫోన్ వాడకం తెలిసిన వారు సెంట్రల్ పవర్ యాప్‌ను చాలా సులభంగా ఆపరేట్ చేస్తారు. మా సిబ్బంది కూడా వినియోగదారులకు ఈ యాప్‌పై అవగాహన కల్పిస్తున్నారు. కరపత్రాలు పంపిణీ చేస్తున్నాం. ఒక్కసారి యాప్‌ను వినియోగిస్తే తరువాత చాలా సులభంగా విద్యుత్ బిల్లులు ఈ యాప్ చెల్లిస్తారు.
– సన్యాసిరావు, విద్యుత్‌శాఖ ఏఈ, బేస్తవారిపేట

ముంచెత్తిన వాన




జిల్లాలో పలుచోట్ల సోమవారం రాత్రి ఉరుములు మెరుపులతో భారీ వర్షం పడింది. ఒంగోలు నగరంతో పాటు కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో వర్షం పడింది. ఓ మోస్తరుగా వర్షానికి నగరంలో వీధులన్నీ జలమయమయ్యాయి. పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. – సాక్షి, ఒంగోలు

జీరో హెచ్‌ఐవీ లక్ష్యంతో అవగాహన కార్యక్రమాలు

- డీఎంహెచ్‌ఓ డాక్టర్ సురేష్ కుమార్

ఒంగోలు టౌన్: జిల్లాలో ఒక్క హెచ్‌ఐవీ పాజిటివ్ కేసు కూడా లేకుండా చేసే లక్ష్యంతో హెచ్‌ఐవీపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద హెచ్‌ఐవీపై అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ సోకితే కలిగే అనర్థాలను వివరిస్తూ ప్రచురించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎయిడ్స్ బాధితుల పట్ల వివక్షత చూపవద్దని, సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వంటివాటికి దూరంగా ఉండాలని చెప్పారు. సోమవారం నుంచి 8 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా అవగాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ర్యాలీలో ఏఆర్టీ సెంటర్ ఎస్ఎంఓ డా.శ్యామూల్, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టీబీ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ సాగర్, డిగ్రో, షేక్ అమీన్ సాహెబ్, ఎస్‌కే పీర్ బాషా, సునీల్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- గుంటూరు రైల్వే డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సత్యప్రసాద్


ఆర్‌పీఎఫ్ సిబ్బందితో సత్యహరిప్రసాద్

దొనకొండ: రాత్రి వేళల్లో రైలు బండ్లు స్టేషన్‌లో ఆగినప్పుడు ఆర్‌పీఎఫ్ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని గుంటూరు డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ సత్యహరిప్రసాద్ తెలిపారు. సాధారణ తనిఖీలో భాగంగా సోమవారం ఆయన దొనకొండ ఆర్‌పీఎఫ్ స్టేషన్‌ను పరిశీలించి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుమ్మలచెరువు-నడికుడి రైల్వే స్టేషన్ల మధ్యలో ఇటీవల కాలంలో ఒకసారి చెన్నై-సికింద్రాబాద్, నడికుడి-నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్‌లు ఆపి చోరీ, ప్యాసింజర్లను భయభ్రాంతులకు గురిచేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయని గుర్తు చేశారు. మరీ ముఖ్యంగా ఆర్‌పీఎఫ్‌లు ప్యాసింజర్లకు రక్షణ కల్పిస్తూ సుఖంగా ప్రయాణం చేసేలా విధులు నిర్వహించాలన్నారు. దొనకొండ ఆర్‌పీఎఫ్ స్టేషన్‌లో ఏఎస్ఐ, ముగ్గురు సిబ్బంది మాత్రమే ఉన్నారని, డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందన్నారు. సెక్యూరిటీ పరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తెలియజేయాలన్నారు. ఆయన వెంట ఏఎస్ఐ ఎం.యల్లయ్య, సిబ్బంది ఉన్నారు.